# రాయితీల ఫలాలు కస్టమర్లకే



**ఆరు నెలలుగా** నిస్తేజంగా ఉన్న రియల్టీ మార్కెట్ మళ్లీ గాడిన పడిందని అపర్ణా ఇన్‌ఫ్రా హౌసింగ్ డైరెక్టర్ డీఎస్ ప్రసాద్ అభిప్రాయపడ్డారు. రియల్టీ మార్కెట్‌పై ఆర్థిక మాంద్య ప్రభావం గురించి, తమ కంపెనీ చేపట్టిన ప్రాజెక్టుల తీరుతెన్నుల గురించి 'సాక్షి రియల్టీ'తో ఆయన ముచ్చటించారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే....

రియల్టీ మార్కెట్‌లో ఆరు నెలలుగా స్తబ్దత నెలకొన్న మాట వాస్తవమే. అమ్మకాల్లో జోరు తగ్గింది. కొనుగోలుదారులు కూడా ధరలు ఇంకా తగ్గుతాయేమోనని వేచి చూస్తున్నారు. అయితే ఇప్పటికే ఐదు నుంచి 10 శాతం మేర ఫ్లాట్ల ధరలు తగ్గాయి. మార్కెట్లో రూమర్లు ఎక్కువయ్యాయి. మా భాగస్వామ్య సంస్థ మోర్గాన్‌స్టాన్లీపై మాంద్యం ప్రభావం లేదు. మేం ఆర్థికంగా పరిపుష్టంగా ఉన్నాం. అపర్ణా సరోవర్‌ను ప్రకటించిన వెంటనే ఫ్లాట్ల అమ్మకాలు జోరుగా సాగాయి. ఇప్పటికే 50 శాతం పైగా ఫ్లాట్లను విక్రయించాం. అమెరికా ఆర్థిక మాంద్యం సెగలు మన రియల్ ఎస్టేట్ రంగాన్ని తాకకముందే ప్రాజెక్టులో 50 శాతం ఫ్లాట్ల అమ్మకాలు జరిపాం. గత ఏడాది ఫిబ్రవరిలో సరోవర్‌కు 500 మీటర్ల దూరంలో ప్రారంభించిన అపర్ణా

మిగతా IIవ పేజీలో ▶